ఏఐతో కృత్రిమ గర్భధారణ

ఐవీఎఫ్ (కృత్రిమ గర్భధారణ)లో ఏఐ సాయంతో ప్రపంచంలోనే తొలి శిశువు ఏప్రిల్ 10న మెక్సికోలో జన్మించింది. న్యూయార్క్, మెక్సికో వైద్యుల బృందం చేపట్టిన పూర్తి ఆటోమేటెడ్ ఐవీఎఫ్ విధానంతో 40 ఏండ్ల మహిళ మగ శిశువుకు జన్మనిచ్చింది. శుక్ర కణాన్ని నరు అండంలోకి ఇంజెక్ట్ చేయడ మన్నది (ఐసీఎస్ఐ) ఐవీఎఫ్‌లో సర్వసాధరణమైన ప్రక్రియ. దీంట్లో ఉండే 23 దశలను మానవ ప్రమేయం లేకుండా ఏఐ సాయంతో వైద్య బృందం పూర్తి చేసి రికార్డు సృష్టించింది. వైద్యులు తయారు చేసిన నూతన పద్ధతిలో పూర్తిస్థాయి ఆటోమేటెడ్ ఐవీఎఫ్ విధానంలో సంతానోత్పత్తి ప్రపంచంలోనే తొలిసారి. దీంతో 1990 నుంచి వైద్యులు ఉపయోగిస్తున్న ఐసీఎస్ఐ సాధారణ ప్రక్రియకు నూతన పద్ధతి ప్రత్యామ్నాయంగా మారనున్నది.

ఐఐటీల్లో చదివి... రైతులకు, సమాజానికి సేవ చేయాలని, వారి ముఖాల్లో సంతోషం చూడాలనే తపనతోనే సివిల్స్‌వైపు వచ్చి మూడు, నాలుగు ప్రయత్నాల్లో ఐపీఎస్. ఐదో ప్రయత్నంలో ఐపఎస్ సాధించిన వరంగల్ విద్యార్థి, ఐఐటీయన్ రావుల జయసింహా రెడ్డి విజయ ప్రస్థానం ఆయన మాటల్లో...

రెండు సార్లు ఐపీఎస్...
ఈసారి ఐపఎస్

బీటెక్ కాగానే సివిల్స్ వైపు..

- చదువు పూర్తి కాగానే అందరిలా క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌కు వెళ్లలేదు. చిన్నప్పటి నుంచి పెరిగిన వాతావరణం వల్ల నాలో సివిల్స్ వైపు వెళ్లాలని మొదటి నుంచి ఉంది. దీనికి ప్రధాన కారణం నాన్న వ్యవసాయ శాస్త్రవేత్త కావడంతో తరుచుగా జిల్లా కలెక్టర్‌ను కలవడం తర్వాత ఇంటికి వచ్చి కలెక్టర్ గురించి మాట్లాడటం వల్ల నాలో కలెక్టర్ అయితే సమాజానికి చాలా చేయవచ్చనే భావన ఏర్పడింది. అంతేకాకుండా తాతయ్య ఊరు కాట్రపల్లిలో గ్రామీణ వాతావరణం, రైతుల సమస్యలు చూడటం సివిల్స్ వైపు రావడానికి కారణం. అంతేకాకుండా కాలేజీలో చేసిన ప్రాజెక్ట్‌లు ముఖ్యంగా అగ్రికల్చర్ అవుట్‌పుట్ పెంచడానికి సాంకేతికతతో సాయిల్, ఫర్టిలైజర్స్ తదితర విషయాలకు సంబంధించి ప్రిసిషన్ ఫార్మింగ్, ట్రాన్స్‌పోర్ట్‌పై చేసిన ప్రాజెక్ట్‌లతో ప్రజల కండ్లలో చూసిన సంతోషం చాలా తృప్తిగా అనిపించింది. ఇవన్నీ నన్ను సివిల్స్‌వైపు నడిపించాయి.

ఐదో ప్రయత్నంలో ఐపఎస్

- 2019లో గ్రాడ్యుయేషన్ పూర్తయిన తర్వాత 2020లో మొదటి అటెంప్ట్ ఇచ్చాను. ప్రిలిమ్స్ క్లియర్ అయ్యింది. రెండోసారి 2021లో కూడా మెయిన్స్‌లో విఫలమాయ్యను. మూడోసారి 2022లో 217 ర్యాంక్ సాధించాను ఐపీఎస్ వచ్చింది. నాలుగో సారి 2023లో 104 ర్యాంక్ సాధించాను. కానీ అప్పుడు కూడా ఐపీఎస్ వచ్చింది. ప్రస్తుతం నేషనల్ పోలీస్ అకాడమీలో శిక్షణలో ఉన్నాను. ఐఏఎస్ సాధించాలనేది నా అంతిమ లక్ష్యం కావడం వల్ల ఐదో ప్రయత్నంలో 46వ ర్యాంక్ సాధించాను. ఐఏఎస్ వస్తుంది.

ప్రిలిమ్స్..

- అందరిలాగానే ప్రతి సబ్జెక్టుకు స్టాండర్డ్ బుక్స్ చదివాను. పుస్తకాలు చదువుతుంటే అన్నీ అర్థం అయ్యాయి. దీనికి కారణం అన్నీ మన చుట్టూ జరిగేవే కాబట్టి ఇబ్బంది అనిపించలేదు. సబ్జెక్టు పెద్ద టెక్నికల్‌గా ఉండదు. నోట్స్ తయారు చేసుకున్నాను.
- ప్రిలిమ్స్ కోసం ముఖ్యంగా కనీసం ఏడెనిమిదేండ్ల పీవైక్యూస్‌లు తప్పక చేయాలి. దీనివల్ల మనకు ఏ సబ్జెక్టు నుంచి ఎటువంటి ప్రశ్నలు ఇస్తున్నారు. మన స్థాయి ఏమిటీ అనేది అర్థమవుతుంది. పరీక్ష దగ్గర పడుతున్నప్పుడు టెస్ట్ సిరీస్ రాశాను. మాక్ టెస్ట్‌లు సాల్వ్ చేయడం వల్ల మనం మిస్సయిన వాటిని, గ్యాప్స్‌ను ఫిల్ చేసుకున్నాను. కరెంట్ అఫైర్స్ కోసం కూడా కోచింగ్ ఇన్‌స్టిట్యూట్ వారి మంత్లీ మేగజైన్స్ చదివాను. దీనికోసం విజన్ ఐఏఎస్ మేగజైన్ ఫాలో అయ్యాను. దీంతోపాటు డైలీ పేపర్స్ రెగ్యులర్‌గా చదివేవాడిని. నోట్స్ తయారు చేసుకోవడం చాలా ముఖ్యం. దాన్ని రివిజన్ చేయడం ముఖ్యం. నా విషయంలో ఎప్పుడూ ప్రిలిమ్స్ క్లియర్ అయ్యేవాడిని. ప్రిలిమ్స్‌లో ఇబ్బంది పడలేదు.

మెయిన్స్..

- ఆప్షనల్ సబ్జెక్ట్ పొలిటికల్ సైన్స్. దీనికి నోట్స్ రిఫర్ చేయడం ముఖ్యం. ఐఆర్‌కు న్యూస్ పేపర్స్ ఆర్టికల్స్ చదవడం ముఖ్యం. ముఖ్యంగా అబ్జర్వర్ రీసెర్చ్ ఫౌండేషన్, ఇండియన్ ఎక్స్‌ప్రెస్, హిందీ పేపర్లలోని ఆర్టికల్స్ చదివాను. టాపర్స్ కాపీలను చూసేవాడిని. టాపర్స్ టెస్ట్ సిరీస్‌ల ఆన్సర్ షీట్‌లను చూసి అలానే రాసి పేపర్లను దిద్ది చ్చుకునేవాడిని. రైటింగ్ స్కిల్స్ మెయిన్స్‌కు గ్రాడ్యుయల్‌గా ఇంప్రూవ్ అయ్యింది.
- జనరల్ స్టడీస్ కోసం ఫోరం ఐఏఎస్ టెస్ట్ సిరీస్ తీసుకుని మెంటార్స్‌తో మాట్లాడుతుండేవాడిని.
- ఆప్షనల్ విషయంలో నాకు తెలిసిన సీనియర్ శ్రీపాల్ అన్న (ప్రస్తుతం ఫారిన్ సర్వీస్‌లో ఉన్నారు)తో చర్చించడం వల్ల చాలా ఉపయోగపడింది. ఆన్సర్స్ రాయడం చర్చించడం వల్ల ప్రిపరేషన్ మెరుగైంది.

ఇంటర్వ్యూ..

- మొదటి ఇంటర్వ్యూ అంటే మూడో ప్రయత్నంలో నాలుగైదు మాక్ ఇంటర్వ్యూలు ఇచ్చాను. రెండోసారి అంటే నాలుగో ప్రయత్నంలో ఒకటో రెండు నామమాత్రంగా మాక్ ఇంటర్వ్యూలు ఇచ్చాను. ఈసారి మాత్రం ఒక్క మాక్ కూడా ఇవ్వలేదు.
- నా ఉద్దేశంలో మాక్ అనేది అంత ఇంపార్టెంట్ కాదు. మాక్‌కు ఒరిజినల్ ఇంటర్వ్యూకు సంబంధం ఉండదు. కానీ ప్రారంభంలో కొద్దిగా ఉపయోగపడుతుంది. ఒరిజినాలిటీతో ఇంటర్వ్యూతో హాజరైతే మంచి మార్కులు వస్తాయి.

ఇంటర్వ్యూలో 195 మార్కులు వచ్చాయి

- ఈసారి అంటే ఐదో ప్రయత్నంలో దినేష్ దాసా సార్ బోర్డు ఇంటర్వ్యూ చేసింది. సుమారు 30 నిమిషాల పాటు ఇంటర్వ్యూ జరిగింది. దాదాపు అన్ని అంశాలపై ప్రశ్నలు వేశారు. ముఖ్యంగా ఐపీఎస్‌లో ఉండటం వల్ల దానికి సంబంధించిన అంశాలపై ప్రశ్నలు అడిగారు. సైబర్ క్రైమ్ పెరుగుతుంది దానిపై, ట్రంప్, ఏఐ రైవల్రీ, డీప్‌సీక్ తదితర అంశాలు అడిగారు.

భవిష్యత్తులో సివిల్స్ రాసే వారు..

- ఈ ప్రాసెస్‌ను ఇష్టపడాలి. నా వరకు నేను కంఫర్టబుల్‌గా, హ్యాపీగా ప్రిపేరయ్యాను. రోజూ ఉదయాన్నే లేవడం పేపర్స్ చదవడం కొత్త విషయాలు తెలుసుకోవడం, నోట్స్ రాసుకోవడం చేసేవాడిని. యావరేజ్‌గా 7-8 గంటలు చదివేవాడిని, ఎగ్జామ్స్ దగ్గర పడ్డప్పుడు కొంచెం ఎక్కువగా చదివేవాడిని.
- సోషల్ మీడియాకు పూర్తిగా ఐసోలేట్ అవ్వలేదు. కాకపోతే ఎక్కువ సమయం వాడేవాడిని కాదు. టైం వేస్ట్ అవుతుందన్నప్పుడు వాటి టైం తగ్గించుకునేవాడిని దీనికోసం కొన్ని యాప్స్ ఉండేవి టైం కంట్రోలింగ్ కోసం. కానీ పూర్తిగా మాత్రం ఐసోలేట్ కాలేదు.
- ఐదుసార్లు అంటే లాంగ్ జర్నీ. అయితే మొదటి రెండుసార్లు ఫెయిల్ అయ్యాను. కానీ అప్పుడు కూడా చాలా దగ్గరగా వచ్చి మిస్ కావడం వల్ల బాధపడలేదు. నావల్ల కాదు అనే భావన లేదు. నేను సాధిస్తాను అనే నమ్మకం మరింత పెరిగింది. ఇంకా ఏం చేయాలని ఆలోచించేవాడిని. కాకపోతే అప్పుడుప్పుడు నాతోటి వారు యూఎస్ ఏలో మంచి జాబ్స్ చేస్తున్నారని అనిపించేది. ఈ సమయంలో నా ఫ్యామిలీ, అన్నయ్య, అమ్మానాన్న చాలా సపోర్టివ్‌గా ఉన్నారు. ధైర్యం చెప్పారు. భయపడ్డా, లో ఫీల్ అయినా కానస్టంట్‌గా మోటివేట్ చేసేవారు. డాడీ అయితే మంచి ఉదాహరణలతో ముఖ్యంగా ఫెయిల్యూర్స్ తట్టుకుని సక్సెస్ అయిన వారి స్టోరీలను చెప్పేవాడు. చాలా మోటివేట్ అయ్యేవాడిని. చుట్టూ ఫ్యామిలీ మెంబర్స్ ఉండటం వల్ల బాధలు, ఒంటరితనాన్ని సులభంగా జయించగలిగాను. దీంతోపాటు ప్రిపరేషన్‌లో సర్కిల్ పెరిగింది. ఆ గ్రూప్ వల్ల కూడా ధైర్యం పెరిగింది. అందరం సమస్యలు షేర్ చేసుకోవడం వల్ల నాలో భయాన్ని పోగొట్టుకున్నాను. మూడు, నాలుగో ప్రయత్నంలో సర్వీస్ రావడం సంతోషం కలిగించింది.
- మనల్ని మనం ఇబ్బంది పెట్టుకుంటూ చదవద్దు. రోజుకు 16 గంటలు చదువుతా అని పోవద్దు. బోర్ కొట్టినప్పుడు మన హాబీలతో రిఫ్రెష్ అవుతూ ప్రాసెస్‌ను ఎంజాయ్ చేస్తూ ప్రిపేర్ కావాలి.
- ఎగ్జామ్ ఏంటో అర్థం చేసుకోవాలి. ఏం చదవుతున్నాం అనేది ముఖ్యం. ఏం రాసి వచ్చాం అనేది కూడా ముఖ్యం. దీనికోసం ప్రీవియస్ క్వశ్చన్ పేపర్స్, టాపర్స్ కాపీలను చూడటం వల్ల మనకు ఏం రాయాలి? ఎలా రాయాలన్నది అర్థమవుతుంది. దాన్ని బట్టి మనం చదివేదాన్ని ప్లాన్ చేసుకోవచ్చు.

కోచింగ్ లేకుండా సాధించవచ్చా..

- సాధించవచ్చు. ఎందుకంటే మనకు ఇంటర్నెట్ ఉంది. కావల్సినదంతా ఆన్‌లైన్‌లో దొరకుతున్నది. ఎక్కడి నుంచైనా చదివి సాధించవచ్చు.
- జాబ్ చేస్తూ కూడా సాధించవచ్చు. నా అడ్వైజ్ ఏంటంటే జాబ్ చేస్తూ కొంత లేటైనా కూల్‌గా ప్రతిరోజు పర్టిక్యులర్ టైం పెట్టుకొని ప్రిపేరైతే తప్పక సాధించవచ్చు.
- లాంగ్ జర్నీలో ఒకవేళ ఫెయిలైనా బాధపడాల్సిన అవసరం లేదు. ఎందుకంటే యూపీఎస్సీ కోచింగ్ సెంటర్స్‌లో ఫ్యాకల్టీగా, ఎన్‌జీవోల్లో పాలసీ మేకర్స్‌గా ఇలా అనేక అవకాశాలు వస్తాయి. ఈ ప్రిపరేషన్‌తో ఇతర పోటీ పరీక్షల్లో సులువుగా విజయం సాధించవచ్చు. నమ్మకం ఉంటే అపజయం అనేది తాత్కాలికమే. విజయం తథ్యం. పాజిటివ్ థింకింగ్‌తో ముందుకు పోవాలని సూచిస్తాను.

కుటుంబం

మాది వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని జగన్నాథపల్లి. నాన్న రావుల ఉమారెడ్డి. ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్‌గా పని చేస్తున్నారు. అమ్మ లక్ష్మి. అన్నయ్య మనీష్ చంద్రారెడ్డి కాలిఫోర్నియాలో ఆపిల్ కంపెనీలో జాబ్ చేస్తున్నాడు. 1-6 వరకు జగిత్యాలలో, 7-10 వరంగల్‌లో, ఇంటర్ హైదరాబాద్‌లో చదివాను. ఆ తర్వాత ఐఐటీ హైదరాబాద్‌లో ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ 2019లో పూర్తిచేశాను.

కే.వి శర్మ